ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.03.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల దాఖలుకు ఈరోజుతో తుది గడువు ముగుస్తుంది.
2. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ రోజు ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొంటారు.
4. హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ రోజు సాయంత్రం జరిగే ఐపీఎల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

లోక్ సభ ఎన్నికలు

లోక్ సభ ఎన్నికల మొదటి విడతకి నామినేషన్ల దాఖలుకు ఈరోజు ఆఖరి రోజు. అయితే బిహార్ లో చివరి తేదీ రేపు. మొదటి విడతలో 17 రాష్ట్రాలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ల పరిశీలన రేపు జరుగుతుంది. ఉపసంహరణకు తుది గడువు మార్చి 30న జరుగుతుంది. బీహార్ లో నామినేషన్ల పరిశీలన ఈ నెల 30 కాగా ఉపసంహరణకి చివరి తేదీ వచ్చే నెల 2. ఓటింగ్ ఏప్రిల్ 19న జరుగుతుంది.. రెండో దశ ఎన్నికలకు నోటిఫికేషన్ రేపు జారీ అవుతుంది. రెండో విడతలో 89 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

ఎన్.ఎస్.డి.

శాంతకుమారి ధాన్యం కొనుగోలు లీడ్

యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. ఆమె నిన్న హైదరాబాద్ నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, ఎండాకాలం నేపథ్యంలో త్రాగునీటి సౌకర్యాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, యాసంగి సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు.

DESK

యాసంగి - నల్గొండ

యాసంగి లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. ఇందులో 175 ఐకెపి ఆధ్వర్యంలో,180 పి ఏ సి ఎస్ ద్వారా, 15 రైతు ఉత్పత్తి దారుల కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. నల్గొండలో జరిగిన

ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడూతూ..... జిల్లా వ్యాప్తంగా 5 లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రావచ్చని అంచనా వేసినట్లు తెలిపారు.

PTC NLG

NIRMAL

నిర్మల్ జిల్లాలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఏప్రిల్ తొలి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు.

PTC NRML

JNGM DHANYAM KENDRALLU

జనగామ జిల్లాలో మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ అంచనాతో 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని, ముందుగా మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, అవసరాలకు తగినట్లుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ధాన్యం కొనుగోలుకు కేంద్రాలలో సామగ్రి కొరత లేదని కలెక్టర్ తెలిపారు.

PTC JNG

రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని అధికారులు మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు.

PTC RJ SRCL

హైకోర్టు

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వద్ద బుద్వేల్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ వద్ద 100 ఎకరాల్లో నిర్మించే నూతన హైకోర్టు భవనాల నిర్మాణాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఈ సాయంత్రం భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, ఇతర న్యాయమూర్తులు పాల్గొంటారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌తో 18 నెలల్లో భవనాల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కావటం లేదు.

DESK

నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం భద్రతపై సమగ్రంగా అధ్యయనం చేయించాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కేంద్ర జలసంఘం సిఫార్సుల మేరకు గరిష్ఠ వరద ప్రవాహాన్ని తాజాగా అంచనా వేయాలని సూచించింది. ఇందుకు సంబంధించిన నివేదిక నీటిపారుదల శాఖకు అందింది. భద్రత దృష్ట్యా సాగర్ గేట్ల నిర్వహణను కృష్ణా బేసిన్‌లోని ఇతర రిజర్వాయర్లతో కలిపి సంయుక్తంగా చేపట్టాలని పేర్కొంది. ప్రాజెక్ట్ కు చేయాలల్సిన మరమ్మతులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని సూచించింది. సాగర్ డ్యాంను పరిశీలించి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సిఫార్సు చేసేందుకు జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ నిపుణుల కమిటీని నియమించింది.

DESK

రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్నారు. ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో పార్టీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పాల్గొంటారు. టీపీసీసీ అధ్యక్షుడు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హాజరుకానున్నారు. ఈ సమావేశంలో తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. తెలంగాణలో ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ప్రకటించిన ఏఐసీసీ ఈ రోజు మిగిలిన 8 స్థానాలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకోనుంది.

DESK

ఎలివేటెడ్ కారిడార్

ఎలివేటెడ్ కారిడార్ విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు హెచ్ఎండీఏ కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ దాన కిశోర్, జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి, కంటోన్మెంట్ ఉన్నతాధికారులు నిన్న సమావేశం అయ్యారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయిన్పల్లి డెయిరీ ఫామ్ రోడ్ వరకు, జేబీఎస్ నుంచి శామీర్పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించనున్నారు.

DESK

వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలో నీటి లీకేజీ లు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో వేసవి నీటి ఎద్దడి ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై ఈరోజు ఆయన సమీక్ష నిర్వహించారు.

PTC WGL

నీటి ఎద్దడి – రాజన్న సిరిసిల్ల

వేసవి సమయంలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీవో వీరబుచ్చయ్య అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో చేతి పంపులు, బోర్లు చెడిపోతే వెంటనే మరమ్మ తులు చేయించాలన్నారు. పారిశుద్ధ్యం, వైకుంఠధామం, పల్లెప్రకృతి వనం, నర్సరీ, కంపోస్టు షెడ్, నీటి సరఫరా నిర్వహణ , నర్సరీలో మొక్కల సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. PTC RJSRCL

ఐపిఎల్

హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ రోజు సాయంత్రం జరిగే ఐపీఎల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముంబై ఇండియన్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. స్టేడియంలో 2 వేల 800 మంది సిబ్బందితో భద్రత, 360 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11న్నర గంటల వరకు పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

DESK

ఓటర్ చైతన్యం - సంగారెడ్డి

ఓటర్లను చైతన్యం చేయడమే స్వీప్ ప్రధాన లక్ష్యమని, ప్రణాళిక బద్దంగా ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సంగారెడ్డి జిల్లాకలెక్టర్ క్రాంతి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు స్వీప్ కోర్ కమిటీ సమావేశం జరిగింది. మహిళా శిశుసంక్షేమశాఖ, మెప్మా సిబ్బందితోను, ట్రాన్స్ జెండర్లతోను, వ్యవసాయశాఖ రైతులతోను స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

PTC SRD

జగిత్యాల ఓటర్ చైతన్యం

ఓటర్లను చైతన్య పరిచే స్వీప్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి లో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఈ రోజు ఉ దయం 5కే రన్ నిర్వహించారు. జిల్లా అదుపు కలెక్టర్ దివాకర జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

PTC JGL

ఓటర్ చైతన్యం - కామారెడ్డి

ఓటర్లను చైతన్య పరిచే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం కామారెడ్డి జిల్లా కామారెడ్డి లో 5కే రన్ నిర్వహించారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశంతో ఉదయం 6 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుండి 5 కే రన్ ప్రారంభించారు. ఈ

కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ సింధుశర్మ ఇతర ఉన్నతాధికారులు , పౌరులు పాల్గొన్నారు.

RJ SRCL

ఉష్ణోగ్రతలు

రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ తెలిపింది.ఈ రోజు నుంచి 29 వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

DESK